
**ఆటా కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ**

# యుద్ధకాండం

- మధురాంతకం నరేంద్ర



నాలుగు రోడ్ల కూడలి లోంచీ కుడివైపు తిరుగుతున్న ఆటోకేసి విసుగ్గా చూస్తూ ''యిటు కాదు. మేం యిందిరానగర్‌కెళ్లాలి. లెఫ్ట్‌కు తిప్పు' అంటూ కేకేసింది సవిత.

మెడను ప్రశ్నార్థక చిహ్నంలా వెనక్కు తిప్పిన డ్రైవరును పట్టించుకోకుండా ''మేం సంజీవయ్యనగర్‌కే వెళ్తున్నాం. ముందుకు పోనీ'' అన్నారు సారథి.

సవిత భర్తవైపు విస్మయంగా చూసింది. అలసిపోయిన అతడి ముఖంలో చిడుముడిపాటు స్పష్టంగానే కనబడుతోంది. యెండి వడలిపోయిన ఖర్జూరాల్లా వెలవెలబోతున్న కళ్లనూ, వాటిపైన బొమ ముడిపడిన కనుబొమలనూ అతడి కళ్ళజోడు దాచిపెట్టలేకపోతోంది. నాలుగైదు తెల్లవెంట్రుకలుగూడా వున్న అతడి మీసాల కుదుళ్ళలో చిరుచెమట పొటమరిస్తోంది. అతడి పాదాల దగ్గరి సూట్‌కేసును మరోసారి చూస్తూ ''యేదైనా అర్జెంటు ప్రయాణమా?''అని అడిగింది ఆమె.

''మీ స్కూలు టెలిఫోను పాడయిందా? మార్నింగ్‌నుంచీ యెన్నిసార్లు ప్రయత్నించినా పలకడం లేదు''. ఆమె మాటలు వినబడనట్టుగా తన ప్రశ్నను సంధించాడు సారథి.

''ఆ కాలనీలో యెక్కడో డ్రైనేజీ కోసమని తవ్వేశారు. ఆ పక్క లైన్లన్నీ డెడ్ అయ్యాయి''అంటూ ఆటోలో అటువైపు కూర్చున్న పద్నాలుగేళ్ల కుర్రాడ్ని చూసి నవ్వుతూ పలకరించడానికి ప్రయత్నించిందామె. పుస్తకాలనన్నింటినీ లోపల దాచుకోలేక పిగిలిపోయేలా వున్న పెద్ద సంచిని వొడిలో పెట్టుకుని కూర్చున్న ఆ కుర్రాడు మాత్రం తన చూపుల్ని యేదో కనిపించని కొక్కానికి తగిలించినట్టుగా గాలిలోకే చూస్తున్నాడు. ''బబ్లూను యింట్లో వదలిపెట్టి వచ్చేయలేకపోయారా? టేబుల్ పైన వాడికోసం టిఫెను పెట్టాను. మధ్యాహ్నం యేం తిన్నాడో యేమో?'' అందామె భర్తవైపు ముఖం చిట్లించుకుని చూస్తూ.

కళ్ళజోడులోంచీ చూస్తున్న సారథి చూపులు గాలిలో ఆధారం దొరకనట్టుగా తత్తళిస్తున్నాయి. గట్టిగా బిగుసుకుంటున్న అతడి పిడికిళ్ళు అతడేదో వుద్వేగంలో వున్నట్టుగా చెబుతున్నాయి. తుపానులో వూగిపోయే చిగురాకుల్లా అతడి పెదవులు రెండూ వణుకుతున్నాయి.

''బబ్లూను ట్యూషన్లో వదలిపెట్టాల్సిన టయుమయ్యింది'' అందామె పెద్దగా నిట్టూరుస్తూ.

''వీడ్ని ట్యూషన్లో వదిలిపెట్టడానికే సంజీవయ్యనగర్‌కెళ్తున్నాం'' అన్నారు సారథి ముక్తసరిగా.

బబ్లూనూ, సారథినీ మార్చిమార్చీ చూశాక సవిత ''యిందిరానగర్ ట్యూషను మార్చేస్తున్నారా?''అని అడిగింది.

కాస్సేపు యెవరూ మాట్లాడలేదు. కార్యాలయాలూ, పాఠశాలలూ వదిలిపెట్టే సమయం కావడంచేత రోడ్డుపైన వాహనాల రద్దీ యెక్కువగా వుంది. పేవ్‌మెంట్లపై జన సంచారం రానురానూ పెరుగుతోంది. రోడ్డుకిరువైపులా అంగళ్ళ నిండా జనం తొక్కిసలాడుతున్నారు. గట్లు తెంచుకుని ప్రవహిస్తున్న జనప్రవాహం మధ్యలో తాము కూర్చున్న ఆటో చిన్న ద్వీపంలా తయారైపోయినట్టూ, దానికీ మిగిలిన ప్రపంచానికీ మధ్య సంబంధాలు తెగిపోయినట్టూ అనిపించగానే సవిత వులిక్కిపడింది.

''మార్నింగ్ ఆఫీసుకెళ్లేసరికి వీడి ప్రోగ్రెస్ రిపోర్టు పోస్టులో వచ్చింది...''అన్నాడు సారథి గ్రుక్కిళ్లు మింగుతూ. తరువాత ''యీలోగా వూరినుంచీ పెద్దన్న ఫోన్ చేశాడు''అన్నాడు గొంతు గద్గదికమైపోతూ వుండగా.

''యేమయింది?''అని ఆదుర్దాగా ప్రశ్నించింది సవిత.

కళ్ళజోడులోంచీ చూస్తున్న సారథి చూపులు గాలిలో ఆధారం దొరకనట్టుగా తత్తళిస్తున్నాయి. గట్టిగా బిగుసుకుంటున్న అతడి పిడికిళ్ళు అతడేదో వుద్వేగంలో వున్నట్టుగా చెబుతున్నాయి. తుపానులో వూగిపోయే చిగురాకుల్లా అతడి పెదవులురెండూ వణుకుతున్నాయి.

## రచయిత పరిచయం



**పూర్తిపేరు: మధురాంతకం నరేంద్ర**
**జననం: 1957లో**
**తొలికథ: 1974లో ప్రచురితమైంది.**
**యిప్పటి వరకూ 40 కథలూ, రెండు నవలికలూ (ఇరుకు గదులు, సహగమనం) ప్రచురించబడ్డాయి.**
**2000వ సంవత్సరంలో 'కుంభమేళా' కథల సంపుటి వెలువడింది.**
**కొన్ని కవితలూ, నాటికలు గూడా వివిధ పత్రికల్లో ప్రచురితాలు.**
**తాత్త్విక కథలు అనే సంకలనానికి సంపాదకత్వం.**
**కథావార్షిక కథాసంకలనాలకు 2002వ సంవత్సరంనుంచీ సహ సంపాదకత్వం.**
**ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయంలోని ఆంగ్లశాఖలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా వుద్యోగం.**

సారధి ముఖం అవతలికి తిప్పుకున్నాడు. అతను తన నుతాను సముదాయించుకోవడానికి చేస్తున్న ప్రయత్నమంతా ఆమె కవగతమవుతూనే వుంది.

"ప్ఛ్. లాభం లేదు..." అంటూ పెదవి విరిచేశాడు సారధి. "మాత్స్‌లో నైన్టీఫైవ్. సైన్సులో యెయిటీ నైన్. యింగ్లీషులో నైన్టీ. యిక హిందీలో ... యెన్నో నువ్వే చెప్పు" అంటూ బబ్లూ భుజాన్ని గిల్లాడతను.

తన శరీరానికేమీ నొప్పి కలగనట్టుగా స్తబ్ధంగా కూర్చున్నాడు బబ్లూ. సవిత కళ్లల్లో నీళ్లు తిరిగాయి. "యెన్ని మార్కులొచ్చాయి బబ్లూ?" అందామె గొంతు వణుకుతుండగా...

"నైన్టీటూ"అన్నాడు బబ్లూ తల తిప్పకుండా.

"టోటల్ ఫైవ్‌ఫార్టీ. అంటే నైన్టీ పర్సెంటు. తెలుగులో మాత్రం నైన్టీనైన్. వుపయోగం లేని వాటిల్లో మాత్రం తెలివి వెలిగిపోతోంది. రెండేళ్ళుగా నా వుద్యోగంపైన గూడా శ్రద్ధపెట్టకుండా, వీడి చదువు విషయమే చూస్తున్నాను. ప్రొద్దునో ట్యూషను. సాయంత్రమో ట్యూషను. వీడ్ని తిప్పి తిప్పీ నా కాళ్ళే అరిగిపోతున్నాయి. యెక్కడ వేసిన గొంగళిలా అక్కడే పడున్నాడు వీడు. ఆ ప్రోగ్రెస్ రిపోర్టు సంగతి ముందుగా తెలిసుంటే యెవరి దగ్గరైనా లీవులెటరు పంపేసి వుండేవాణ్ణి. తీరా బ్యాంకుకెళ్ళాక వచ్చింది. లీవులెటరు యిచ్చినా ఆ మేనేజరు గంటవరకూ నన్ను కట్టిపడేశాడు. పన్నెండున్నరకు గానీ వీడి స్కూలుకెళ్ళలేకపోయాను. అక్కడికెంతో నయం! వీళ్ళ క్లాసు టీచరు స్టాఫ్‌రూంలో ఖాళీగానే కనిపించాడు. యిలాగేతై స్కూలు మార్చేస్తానని దబాయించేసరికి మిగిలిన పిల్లల ఆన్సరుషీట్లు తెప్పించి చూపించాడు. వీడిది అయిదో ర్యాంకు. ఫస్టు రాంకు మళ్లీ ఆ చైతన్యకే వచ్చింది. నైన్టీసెవన్ పర్సెంటు. సెకండ్ రాంక్ దీపిక. నైన్టీ సిక్స్. తార్డ్ రాంక్ ప్రణీత్. వాడి నాన్న యెలక్ట్రికల్ డిపార్టుమెంటులో క్లర్కు. కనీసం వారికొచ్చినన్ని మార్కులుగూడా రాలేదు వీడికి. చివరికి ఆ రాహుల్ గాడు గూడా ఫోర్త్ రాంకు కొట్టేశాడు. అందరికీ వొకే టీచరు పాఠాలు చెబుతున్నాడు. వాళ్ళు రాసినంత బాగా వీడు రాయడంలేదు. పొరబాటు స్కూల్లో జరగడం లేదని తెలిసిపోయింది." పెద్దగా మోగుతున్న ఆటో హారనుతో పోటీ పడలేనన్నట్టుగా సారధి గొంతు జీరబోయింది. ఆటో చుట్టూ క్రమ్ముకుంటున్న పొగల తెరలు తన దృష్టికి అడ్డుతగలనట్టుగా బబ్లూ అటే చూస్తున్నాడు.

ముక్కుకడ్డంపెట్టుకున్న రుమాలును మరో చేతిలోకి తీసుకుంటూ "యిది క్వార్టర్లీనే గదా?" అంటూ సారధి ముఖంలోకి బిక్కుబిక్కుమంటూ చూసింది సవిత.

"షటప్" పెద్దగా అరిచాడు సారధి. ఆటోడ్రైవరు గూడా వోసారి వెనక్కు తిరిగి చూసి, తరువాత మళ్లీ సర్దుకున్నాడు. పిల్లిని చూడగానే కలుగులో ముడుచుకుపోయే యెలుక పిల్లలా ఆటో చివరకు వొరిగిపోయింది సవిత.

"అసలు తప్పంతా నీది. కాంపిటీటివ్ స్పిరిటన్నదే లేదు నీకు. నీ బుద్ధే వీడికొచ్చింది." బాగా గద్గదికమైపోయిన కంఠం కీచుకీచుమని పలుకుతుండగా కస్సుమన్నాడు సారధి. "టీచరుగా వుద్యోగం చేస్తే సరిపోదు. నీ బిడ్డగూడా యెలా చదువుతున్నాడో గమనించుకోవాలి. మిగిలిన తల్లిదండ్రులెంత జాగ్రత్తపడుతున్నారో తెలుసుకోవాలి. రామయ్య ఐఐటీ కోచింగు యెంట్రెన్సుకు ట్యూషన్లు సిక్స్తుక్లాసు నుంచే చెప్పిస్తున్నారంతా. నిన్ను నమ్ముకోవడంవల్లే ఆ సంగతి సమయానికి తెలియలేదు నాకు. సెవన్తులోగానీ ఆ స్పెషల్ ట్యూషనులో చేర్పించలేకపోయాను. ఎస్సెల్సీలో ఫైవ్‌ఫార్టీకంటే యెక్కువ మార్కులొస్తే అన్ని కార్పొరేటు కాలేజీలూ ఫ్రీ సీటు యిస్తున్నాయి. యింకా యెక్కువ మార్కులొస్తే పారంట్సుకు యెదురు స్కాలర్‌షిప్పులిస్తున్నారు. రిజల్సొచ్చినప్పుడు పత్రికలన్నీ రాంక్ హోల్డర్ల ఫొటోల్ని ఫ్రంటు పేజీల్లో వేస్తారు. యింటర్వ్యూల్లో వాళ్ళు వాళ్ళ పేరెంట్సెలా తమను యెన్‌కరేజ్ చేశారో చెబుతారు. వాళ్ళ పేరెంట్సు ఫొటోలుగూడా ప్రింటవుతాయి. గవర్మెంటు స్కూళ్ళల్లో చదివిన వాళ్లూ, బొత్తిగా చదువులు రాని పేరెంట్ల పిల్లలూగూడా ర్యాంకులు తెచ్చుకుంటున్నారు. వాళ్ళకంటే మెరుగైన రాంకు రాకపోతే మన చదువులెందుకు? మనం వుద్యోగాలు చేసి లాభమేముంది? మనం బతికి ప్రయోజనమేముంది?" సారధి ముఖంలో చెమటలు పోస్తున్నాయి. అతను నిలువెల్లా వణికిపోతున్నాడు. పెల్లుబుకుతున్న ఆవేశాన్ని బలవంతంగా ఆపుకోడానికి ప్రయత్నించడంతో అతడి మాటలు ముద్దముద్దగా వెలువడసాగాయి.

అతడినటువంటి స్థితిలో చూడగానే సవిత సైతం బెంబేలుపడిపోయింది. ఆమె కళ్ళల్లోంచీ వడివడిగా రెండు కన్నీటి బిందువులు ఆమె వొడిలోకి రాలాయి.

"యిదే సార్, సంజవయ్యనగర్ క్రాస్‌రోడ్సు. యే సైడుకు తిప్పమంటారు?" ఆటోను పేవ్‌మెంటు ప్రక్కకు నడుపుతూ ఆటోడ్రైవరు అడుగుతున్నాడు.



**టీచరుగా వుద్యోగం చేస్తే సరిపోదు. నీ బిడ్డగూడా యెలా చదువుతున్నాడో గమనించుకోవాలి. మిగిలిన తల్లిదండ్రులెంత జాగ్రత్తపడుతున్నారో తెలుసుకోవాలి.**

సారధి జేబులోంచీ చిన్న కాగితాన్ని వెలికి తీసి, దాన్నోసారి చూశాక "మేమిక్కడే దిగేస్తాంలే!" అన్నాడు. సవిత తన హేండ్ బాగులోని లంచ్ బాక్సునోసారి తడిమి చూసుకుంటూ ఆటోదిగింది. స్కూలు సంచిని వీపుకు తగిలించుకున్నాక బబ్లూగూడా ఆటోలోంచీ బయటికొచ్చేశాడు. సారధి ఆటోవాడికి డబ్బులిస్తోండగా సవిత బబ్లూ చేతిలోని లంచ్ బాగ్‌ను తన చేతిలోకి తీసుకుంది. సూట్‌కేసును చేతబట్టుకుని సారధి యెదురుగా కనిపించిన అద్దాల టెలిఫోను బూత్‌లోకి దూరి గబగబా యేదో నెంబరు డయల్ చేయసాగాడు. అవతలినుంచీ సమాధానం వినవచ్చేవరకూ అతడి ముఖంలో కత్తివేటుకు నెత్తురుచుక్క కనిపించలేదు. ఆ తరువాత కళ్ళు చికిలిస్తూ నిలువునా వూగిపోతుండగా పెద్దగా మాట్లాడసాగాడు. అద్దాల తలుపులగుండా అతడి మాటలు బయటికి వినబడకపోయినా, అర్థంగాని భయమేదో తనను ముంచెత్తడంతో సవిత కంగారుపడిపోసాగింది. వీపుపైన పుస్తకాల సంచుల్ని తగిలించుకున్న పదిపన్నెండేళ్ల బడిపిల్లలు కొందరు కొండలెక్కే యాత్రికుల్లా బబ్లూపక్కనుంచే నడచిపోతున్నారు. వాళ్ళను పట్టించుకోకుండా వాడు ట్రాఫిక్కేసి నిర్లిప్తంగా చూస్తున్నాడు.

అయిదారు నిముషాల తర్వాత టెలిఫోన్ బూతులోంచీ బయటికొచ్చిన సారధి, షాపతనికి డబ్బులిచ్చేశాక గబగబా నాలుగైదు షాపులకవతలున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లోకి దూరేశాడు. సవిత బబ్లూ భుజాన్ని పట్టుకుని, వాడ్ని బలవంతంగా యివతలికి తిప్పి, భర్తవెళ్ళిన వైపు సాగబారింది.

సారధి కౌంటరుదగ్గరికెళ్ళి టోకన్లు తెచ్చేలోగా ఆమె బబ్లూ భుజంపైని సంచిని వూడదీసి గోడవారగా వుంచింది. వాష్ బేసిన్ దగ్గరికి తీసుకెళ్ళి వాడి ముఖాన్నిగూడా తానే కడిగింది. నాలుగు ప్లేట్లల్లో పలహారం పట్టుకొచ్చి టేబుల్ పైన పెట్టాడు సారధి. రెండు ప్లేట్లను బబ్లూ ముందుకు జరుపుతూ "రెండూ నీకే! త్వరగా కానీ! కడుపునిండా వుంటే గానీ యేకాగ్రత రాదు. ట్యూషన్లో పది గంటల వరకూ వుండాలి. ఆ తర్వాతే డిన్నరు..." అన్నాడు. తన ప్లేటును రెండు నిముషాల్లో ఖాళీచేసేసి, వెక్కిళ్ళు వస్తూండగా వాటర్ కూలర్ దగ్గరికి పరిగెత్తాడు. అటునుంచీ అటే కౌంటరు దగ్గరికెళ్ళి రెండు గ్లాసుల కాఫీ తీసుకొచ్చాడు.

(మిగతా 12వ పేజీలో)

(9వ పేజీ తరువాయి)

తండ్రి మాటలు చెవినబడనట్టుగా బబ్లూ తన మామూలు వేగంతోనే మొదటి ప్లేటును ముగించాక, రెండో ప్లేటునుగూడా అదే వేగంతో తినసాగాడు. వేడి వేడి కాఫీని చప్పరిస్తూ "మా కొలీగ్ సుదర్శనం కొడుక్కు యెమ్సెట్‌లో స్టేట్ ట్వంటియత్ రాంక్ వచ్చింది" అంటూ నిట్టూర్చాడు సారధి. "కర్నూలు మెడికల్ కాలేజీలో సీటొచ్చింది. విజయనగర్ కాలనీ బ్రాంచీ మేనేజరు రామకృష్ణ చౌదరి రెండో కూతురికి జీఆర్‌యీలో మంచి స్కోరొచ్చింది. వీసాతోబాటుగా న్యూఆర్లియన్సు యూనివర్శిటీవాళ్ళ స్కాలర్‌షిప్పు గూడా వచ్చింది. మొన్ననే మా యూనియన్ సెక్రట్రీ మోహనమూర్తి కొడుకు ఐఐటీ కాంపస్ సెలక్షన్లో సెలక్టయి బెంగుళూరులో పెద్ద రెప్యూటెడ్ కంపెనీలో జాయినయినాడు. నెలకు నలభైవేలు జీతం. పైగా పెర్క్సు..." విజేతల వివరాలు చెబుతున్నందుచేతగా వచ్చు, క్రమక్రమంగా అతడి ముఖంలో మబ్బులు తొలగసాగాయి. కళ్ళలో మెల్లమెల్లగా వెలుతురు విచ్చుకోసాగింది.

భర్త కాస్త తెరిపినబడినట్టు తోచగానే "పాలేమైనా తాగుతావా బబ్లూ?" అని అడిగింది సవిత కొడుకుకేసి తిరిగి చూస్తూ.

సారధి పెద్దగా నిట్టూరుస్తూ టోకెనొకటి కొని కౌంటరు దగ్గరినుంచీ పాల గ్లాసు తీసుకొచ్చాడు. రెండో గ్లాసు తెచ్చుకుని సవిత పాలు చల్లార్చసాగింది.

"త్వరగా తెమలమంటే యింత ఆలస్యం చేస్తారేమిటి?" అన్నాడు సారధి విసుగ్గా. కప్పులో మిగిలిన కాఫీని వొక గుక్కలో మింగేస్తూ " త్వరగా కానీ బబ్లూ! ... బీ క్విక్"అంటూ హెచ్చరించింది సవిత.

"యెమ్సెట్లో రాజారెడ్డి కొడుక్కు తర్టీత్రీ తౌజండ్సులో రాంక్ వచ్చింది." తనలోతాను చెబుతున్నట్టుగా మెల్లగా మొదలుపెట్టాడు సారధి. "కర్నాటకలో యేదో ముక్కూమొహం తెలియక కాలేజీలో పేమెంటు సీటు దొరికింది. అదీ ట్రిపుల్‌యీగాదు. మామూలు సివిలు. మన రాష్ట్రంలో సంవత్సరం తిరిగేసరికి మూడు లక్షల మంది యింజనీర్లు కోర్సు పూర్తిచేసుకుని రోడ్లపైకొస్తున్నారు. వాళ్ళకంటే బియ్యేబీయీడీల పరిస్థితే బాగుంది. వాళ్ళకు కనీసం స్పెషల్ టీచరుద్యోగాలైనా వస్తున్నాయి. మెడిసిన్‌లో సీటొచ్చినప్పుడుండే ఆనందమంతా డిగ్రీ చేతికొచ్చిన తర్వాత చల్లారిపోతోంది. గవర్మెంటు జాబులు లేవు. వూళ్లో వీధికి ముగ్గురు డాక్టర్ల పోటీ. యీ దేశంలో బతుకే లేదు. బాగా చదువుకోని, వీసా సంపాదించుకోని, యుయెస్సేకెళ్తే బతికిపోతావు. లేకపోతే యిక్కడ తగులుకోని అగోరిస్తావు. చేతులు కాలకముందే చిలక్కు చెప్పినట్టు చెబుతున్నాను... ..." ఆవేదనగా మారుతున్న ఆక్రోశాన్ని బలవంతంగా అణచుకునే ప్రయత్నంలో సారధి వుక్కిరిబిక్కిరైపోయాడు. అతడి కళ్ళల్లోంచీ చెంపల పైకి పాకుతున్న కన్నీటి చారికను చూడగానే సవిత చలించిపోయింది. బబ్లూ నిర్లిప్తంగా వాషిన్ బేసిన్ దగ్గర చేతులు కడుక్కుంటున్నాడు.

సారధి సూట్‌కేసు చేతబట్టుకుని చివాలున ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌నుంచీ రోడ్డుపైకొచ్చాడు. వీపుపైన పుస్తకాల సంచిని మోసుకుంటూ బబ్లూ, వాడి లంచ్‌బాగ్‌ను చేతబట్టుకుని సవితా అతడివెనకే నడవ సాగారు.

పేవ్‌మెంట్ పైన పాదచారులు యెవరి లోకాన్ని వాళ్ళు మోసుకెళ్తున్నారు. ట్రాఫిక్ జామ్మయిన వాహనాల వెనకనుంచీ ఫైరింజను గంట గొల్లుమంటోంది.

కాస్సేపటి తర్వాత వో ఫాన్సీషాపు దగ్గరికెళ్ళి "గిఫ్టు ఆర్టికల్సున్నాయా?"అని వాకబు చేశాడు సారధి.

నీళ్ళందక యెండిపోయిన మందార మొక్కలాంటి అమ్మాయొకతి లేని వుత్సాహాన్ని ముఖంలోకి... తెచ్చుకుంటూ షాపులోకి ఆహ్వానించింది.

అక్కడున్న వస్తువులనంతా కలయ జూశాక, వో ఫొటోఫ్రేం చేతికందుకుని "యిది బాగుంది కదా!" అని అడుగుతూ పక్కకు తిరిగాడు సారధి.



కళ్ళల్లో నీళ్లు తిరుగుతుండగా మరింత వేగంగా ముందుకు నడుస్తూ "త్వరగా నడవండి. యిప్పటికే లేటయింది"అన్నాడు జీరబోతున్న గొంతుకతో. కాస్త దూరం నడచాక "యిప్పుడేగా రెండు ప్లేట్లు లాగించాడు. ఆ మాత్రం పుస్తకాలనైనా మోయలేకపోతే యిక పని జరిగినట్టే! అన్నిట్లో వెనకబడుతున్నాడేమిటి వీడు?"అన్నాడు కోపాన్ని ఆపుకోవడానికోసం పిడికిళ్ళు బిగిస్తూ.

"బా...వుంది. కానీ..."అని కాస్సేపు తడబడ్డాక కొంత ధైర్యం కొనితెచ్చుకున్న సవిత "యెవరికోసం?" అంటూ ప్రశ్నించింది.

"కొత్త ట్యూషను మాస్టరుకోసం... మనవాడంటే... ఆయనకు ప్రత్యేకమైన శ్రద్ధరావాలంటే యేదో చెయ్యాలిగదా!... యిలాంటి విషయాలన్నీ నువ్వు నేర్చుకోకపోవడంవల్లే నాకీ తిప్పలన్నీ! అక్కడక్కడా కొందరు హౌస్‌వైపుల్ని చూస్తే కడుపు నిండుతోంది" అంటూ వాపోయాడు సారధి.

సినిమా ప్రొజెక్టరులో రీలు తెగిపోయినప్పుడు తెర పైన నిశ్చలంగా నిలబడిపోయిన బొమ్మలోని పాత్రధారిలా బబ్లూ షాపుముందరే నిలబడి వున్నాడు. పక్క షాపు టీవీలో ప్రసారమవుతున్న క్రికెట్టు ఆటనూ, దానికేసి వీపు తిప్పుకుని నిల్చున్న బబ్లూనూ చూడగానే సారధి ముఖంలోకి కాస్త వెలుతురు వచ్చింది. బహుమతి పొట్లాన్ని చేతబట్టుకుని కౌంటరులో కూర్చున్న వ్యక్తితో "తార్డ్ స్ట్రీటు, సెకెండ్ లైను. యెటెల్లాలి?"అని అడిగాడు. సవిత మాత్రం షాపు బయటికొచ్చి "లోపలికి రాకుండా యిక్కడేం చేస్తున్నావు? కొత్త ప్రదేశమనే భయం కూడా లేదా- నీకు?"అని బబ్లూను గదమాయించింది.

"యిక్కడికి దగ్గరేనంటున్నారు" అంటూ సారధి పేవ్‌మెంటు పైన పెద్దగా అంగలేయసాగాడు. "ఆ యిందిరానగర్ ట్యూషను మాస్టరు దగ్గరికి వెళ్లిన వాళ్లల్లో పోయిన సమత్సరం ఆరుమందిదాకా రామయ్య ఐఐటీ కోచింగుకు సెలక్టయ్యారు. అందుకని యీసారి చాలా మంది ఆయన దగ్గరే చేరారు. డబ్బు సంపాదనలోపడి ఆయన క్వాలిటీ మరచిపోయాడు. అందుకే స్టూడెంట్ల పైన కాన్సెన్ట్రేట్ చెయ్యలేకపోతున్నాడు. యీ సంజీవయ్యనగర్ మాస్టరుదగ్గర పోయిన సంవత్సరం వొకడికే సీటొచ్చింది. పోటీలో వెనకబడిపోవడంతో ఆయన అన్ని పనులూ పక్కనబెట్టి ట్యూషన్లపైనే మనసు పెడుతున్నాడీసారి. ఆయనదగ్గరా చాలామంది చేరారీ సంవత్సరం. అయితే వాళ్ళను బ్యాచీలుగా చేసుకుని, వొక్కో బాచీలోనూ లిమిటెడ్ మెంబర్సునే చేర్చుకుంటున్నాడు. యీసారి చేరిన వాళ్ళల్లో సగం మందికైనా సీట్లు గారంటీ అని చాలెంజి చేస్తున్నాడు." రోడ్డుపైన హాస్పిటల్ అంబులెన్సొకటి పెద్దగా హారను మోగించుకుంటూ వెళ్ళడం గమనించగానే సారధి గొంతు మూగబోయింది.

కళ్ళల్లో నీళ్లు తిరుగుతుండగా మరింత వేగంగా ముందుకు నడుస్తూ "త్వరగా నడవండి. యిప్పటికే లేటయింది"అన్నాడు జీరబోతున్న గొంతుకతో. కాస్త దూరం నడచాక "యిప్పుడేగా రెండు ప్లేట్లు లాగించాడు. ఆ మాత్రం పుస్తకాలనైనా మోయలేకపోతే యిక పని జరిగినట్టే! అన్నిట్లో వెనకబడుతున్నాడేమిటి వీడు?"అన్నాడు కోపాన్ని ఆపుకోవడానికోసం పిడికిళ్ళు బిగిస్తూ.

రోడ్డుపైన్నుంచీ కాలనీలోకి మలుపుతిరిగి, కాస్సేపు నడచాక యిరవై మూడో నెంబరు యిల్లు కనిపించింది. కాంపౌండ్ వాల్ నుంచీ అయిదడుగుల దూరంలో వొక అంతస్థు మాత్రమేవున్న పాత యిల్లది. హాలులో మాత్రమే దీపం వెలగడంచేత లోపల చీకటే యెక్కువగా కనిపిస్తోంది.

"వెనక పోర్షన్లో వున్నాడతను..."అని చెబుతూ గేటు తీసి లోపలికెళ్ళాడు సారధి. ప్రహరీగోడకు వేలాడుతున్న నేమ్ బోర్డుపైన బాణం గుర్తు పక్కసందు వైపుకు చూపుతోంది. అయిదడుగుల వెడల్పున్న ఆ సందులోంచీ ముందుకెళ్ళి యింటి వెనకున్న రెండో ముఖద్వారం దగ్గర నిలబడ్డాడు సారధి. గ్రిల్ తలుపుల వెనక చిన్న వరండా, దానికెడమవైపున ద్వారం దగ్గర డోర్ కర్టెనూ కనిపిస్తున్నాయి. వరండానుంచీ కుడివైపున వున్న గదిలో ఫ్లోరసెంటు దీపం వెలుగుతోంది. ఆ గదిలోంచీ పెద్దగా అస్పష్టంగా గొంతొకటి మోగుతోంది.

గోడపైన స్విచ్‌ని కనిపెట్టాక నొక్కాడు సారధి. లోపల కాలింగ్ బెల్ మోగింది.


కాస్సేపటి తర్వాత ఆ గదిలోంచీ వో నడివయసు వ్యక్తి బయటికొచ్చాడు. రంగేమిటో తెలియని లుంగీ పైన బూడిద రంగు టీషర్టు తొడుక్కున్నాడతను. జీవితంలో అతడు సాగివచ్చిన దూరాన్ని గుర్తుచేస్తున్నట్టుగా అతడి తలపైన కొన్ని వెంట్రుకలు మాత్రమే మిగులున్నాయి. తెలుపు రంగే యెక్కువగా వున్న మీసాలు మరింత పొడుగ్గా సాగుతుండగా అతను నవ్వడానికి ప్రయత్నిస్తూ "మీరు...ఫోను" అని పలకరించాడు.

"అవును సార్! మా వాడ్ని స్కూల్‌నుంచీ యిటే తీసుకొచ్చాను. మధ్యలో హోటల్లో కాసేపు ఆగాం. అందుకే కొంచెమాలస్యమయింది" అన్నాడు సారధి.

"లోపల స్టూడెంట్లున్నారు. వాళ్ళకిన్స్ట్రక్ట్‌చేసి వస్తాను. వెయిట్‌ఫార్ టూ మినిట్స్..."అన్నాడతను.

*(మిగతా వచ్చేవారం)*

## ఆటా కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ



# యుద్ధకాండ

-మధురాంతకం నరేంద్ర

(గతవారం తరువాయి)

అతను లోపలికెళ్ళగానే సందుకటు చివర్లో నిల్చున్న సవితను దగ్గరకు రమ్మని చేయి వూపాడు సారధి. ఆమె రాగానే "లోపల ట్యూషన్లో పిల్లలు చదువుకుంటున్నారు"అన్నాడు రహస్యం చెబుతున్నట్టుగా. ఆమె తల వూపుతూ "యిదే ట్యూషను సారు యిల్లు. అదే టీచింగ్ రూం" అని బబ్లూకు వర్తమానాన్ని సరపరాచేసింది.

మాటవరసకు రెండు నిముషాలని చెప్పినా, వొక నిముషంలోనే ట్యూషను మాస్టరు బయటికొచ్చేశాడు. "హలో! హౌఆర్యూ! వాటీజ్ యువర్ నేమ్?" అంటూ నేరుగా విద్యార్థినే సంధించాడు. బబ్లూ ఆయన వైపుకు తిరగకుండానే "మై నేమ్ యీజ్ పార్థూ. ఐయామ్ స్టడియింగ్ నైన్త్‌క్లాస్ యిన్ కాన్ఫర్డ్ టాలెంట్ స్కూల్!"అని సమాధానం చెప్పాడు.

'థట్స్‌గుడ్... గో అండ్ జాయిన్ ది స్టూడెంట్స్ యిన్‌ది క్లాస్. మీన్‌వైల్ ఐ విల్ డిస్కస్ విత్ యువర్ పారెంట్స్..."అన్నారు మాస్టరు గదివైపుకు చేయి చాపుతూ.

"వెళ్ళి కూర్చోపో" అన్నాడు సారధి అనుమతిస్తున్నట్టుగా.

"మనమలా వెళ్దాం రండి సార్!"అన్నాడు ట్యూషను మాస్టరు. వీధివైపుకు దారితీస్తూ.

సారధి అతడ్ని అనుసరించాక సవిత బబ్లూను టీచింగ్ రూంలోకి తీసుకెళ్ళింది. దాదాపు పది అడుగుల పొడవూ వెడల్పులను మించని ఆ గదిలో పదిహేను మంది పిల్లలు కూర్చుని తలలు పైకెత్తకుండా యేదో రాసుకుంటున్నారు. యెదురుగా బోర్డుపైన నల్ల బోర్డు రోలొకటి వేలాడుతోంది. గదికున్న వొంటరి కిటికీపైన తుప్పుపట్టిన కిటికీ తలుపుల పక్కన బాగా నలిగిన పుస్తకాల దొంతర విరిగిన ఆశ్చర్యార్థక చిహ్నంలా పడి వుంది. పిల్లల మధ్య కాస్త స్థలం సంపాదించిన తర్వాత బబ్లూ వీపుపైని పుస్తకాల సంచిని వూడదీసి "బరువు తీసేశాక నేరుగా నిటారుగా నిల్చోమని యెన్నిసార్లు చెప్పాలి నీకు?" అంటూ విసుక్కొంది సవిత. పిల్లల్లో యెవరినైనా పలకరించడంకోసం చుట్టూ తిరిగింది ఆమె. యెవరూ తనను పట్టించుకోకపోయేసరికి "కూచో! నేనూ వెళ్ళి మాస్టారితో మాట్లాడి వస్తాను" అంది.

గదిలోంచీ వరండాలోకొచ్చాక డోర్ కర్టెనుగుండా యింటిలోపలికి తొంగి చూసింది సవిత. రకరకాల కాలెండర్లూ, ఫోటోలతో క్రిక్కిరిసిన గోడల పక్కన బీరువాలూ, ఫ్రిజ్జూ, పాత గ్రైండరూ, చెక్కస్టాండు పైని టీవీ కనిపిస్తున్నాయి. హాలుకవతలనుంచీ వస్తున్న స్టవ్వు శబ్దం అది వంట గదిని తెలుపుతోంది. అక్కడి నుంచీ వినిపిస్తున్న గిన్నెల చప్పుడు గృహిణి పాలకువను చెబుతోంది.

గడప ముందు సందులో మనుషులెవరూ కనిపించకపోయేసరికి కంగారుపడుతూ గబగబా ప్రహరీగేటు వరకూ నడిచింది సవిత. వీధిలో అప్పుడొకటీ అప్పుడొకటీ మోటరు వాహనం పరిగెడుతోంది. కాలనీ యిళ్ళల్లో దీపాలు వెలుగుతున్నాయి. పక్క యింటి లోంచీ టీవీ గొంతు పెద్దగా వినవస్తోంది. దూరంగా వీధి పక్కన చెట్టుకింద నీడల్లా కనిపించిన ఆకారాలకేసి నడిచిందామె...

"పోర్షను పూర్తిచేయడానికేముంది లెండి! అందరూ చేస్తారు." ట్యూషను మాస్టరు గొంతు కీచుమంటూ దూరానికి వినవస్తోంది. "యిప్పుడు వీధి వీధికీ రెండు మూడు కోచింగు సెంటర్లున్నాయి. టీచింగుకుగూడా వొక స్కీముంటుంది. వొక మెతడుంది. యేయే సబ్జెక్టులకెంత యింపార్టెన్సో తెలుసుకోవాలి. దానికి తగినట్టుగా కోచింగివ్వాలి. సబ్జెక్టు సబ్జెక్టుకూ మెతడు మార్చాలి. యెగ్జామినేషన్సప్పుడు యింకో మెతడ్లో చెప్పాలి. యెంపీసీ తీసుకునే వాళ్ళకు చెప్పినట్టుగా బైపీసీ వాళ్ళకు చెప్పగూడదు. ఐఐటీ వాళ్ళకు స్పెషల్ టీచింగ్ యివ్వాలి. ఎగ్జామినేషన్సుకు క్వొశ్చెన్ పేపర్లు యెవరు సెట్ చేస్తారో డిటెక్ట్‌చేసి తెలుసుకోవాలి. వాళ్ళ సైకాలజీకనుగుణంగా టీచింగ్ మార్చాలి. కొన్నిసార్లు క్వొశ్చెన్ పేపరు లీకయి కొన్ని సెంటర్లలో స్టూడెంట్లు జాక్‌పాట్‌గొట్టేస్తారు. మనం మడిగట్టుకుని కూర్చుంటే మనకే నష్టం. చచ్చోచెడో మనంగూడా ఆ పేపర్లు సంపాదించుకోవాలి.

నతింగ్ యీజ్ అన్‌ఫెయిర్ యిన్ లవ్ అండ్ వార్ అంటారు. దానికి అండ్ యెజుకేషన్ అనిగూడా కలుపుకోండి. అదేదో యుద్ధం పద్దెనిమిది రోజులు సాగిందంటారు. యూరప్‌లో లెవన్ యిర్స్ వార్ బాగా పాపులర్ గదా! మన మిక్కడ పిల్లల్ని పద్దెనిమిదిరవై యేండ్లు యెజుకేషన్‌లో దింపుతున్నాం. యింతకాలం దానిపైన వెచ్చించాక గెలవకపోతే ప్రయోజనం లేదు. లైఫంతా వేస్టు... మార్కులెలా వచ్చాయని యెవరూ అడగరు. యెంతొచ్చాయని మాత్రమే అడుగుతారు..."

"అందుకేగదండీ మా యింటికి దూరమని అనుకోకుండా మా బబ్లూను మీ దగ్గరికి తీసుకొచ్చాను" మళ్ళీ సారధి గొంతు బొంగురుపోతోంది. భర్తకు ధైర్యం చెప్పడంకోసమన్నట్టుగా సవిత దగ్గరికొచ్చి అతడి చేయి పట్టుకుంది.

"నా గురించీ, మా కోచింగ్ సెంటరు గురించీ మీ ఫ్రెండు చెప్పే వుంటాడు. అన్నింటికంటే రెగులారిటీ ముఖ్యం. వొకరోజు మిస్సయినా పోర్షను కవరు చేయడం కష్టం. పోయిన సంవత్సరం జ్వరం వచ్చి వొక బ్రిలియంట్ స్టూడెంట్ వారంరోజులు ట్యూషనుకు రాలేదు. వాడికి ఐఐటీ కోచింగుకు సీటు దొరకలేదు. అలా జరిగితే మీకేగాదు, నా కోచింగుకు గూడా చెడ్డ పేరొస్తుంది..."

"మా వాడికి జ్వరంగానీ సుస్తీగానీ రాకుండా చూసుకుంటాం- సార్!"

"సాయంత్రం రెండో బాచీకి పంపుతామంటున్నారు. అది సెవన్ టూ నైన్ తర్టీ. కనీసం అయిదు నిముషాలు

సిద్ధక్షేత్రము. ఇచ్చటికి మాయావులైన విద్యాధరులు రాజాలరు. అయినప్పటికీ వారు మోసప్రవృత్తితో నిన్ను ఏవిధంగానైనా వంచించే ప్రయత్నాలు చేయగలరు. అందువలన నేను నా విద్యాప్రభావముతో నిన్ను నా కుమార్తెను ఈ ఋష్యమూక పర్వతమునుండి కౌశాంబికి చేరుస్తాను. ఆ తరువాత నేను ప్రభావతి కలిసి నిన్ను వెన్నంటియే అక్కడికి వస్తాము. తక్కిన విషయములు అక్కడ ఆలోచించి వ్యూహరచన చేద్దాము. అటుగాక ఇటు గాక ఈ ఋష్యమూక పర్వతంపై ఉండవలసిన దుర్గతి నాకేం కలిగింది?'' అని ప్రశ్నించింది. అందుకు నరవాహన దత్తుడు అంగీకరించాడు మరుక్షణమే ధనవతి నరవాహన దత్తుణ్ణి, అజినావతిని అక్కడి నుంచి కౌశాంబికి చేర్చింది.

నరవాహనదత్తుడి రాకకోసం పుర ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్నారు. ఒక్కసారిగా గగనములో సతీసమేతముగా నరవాహనదత్తుడు కనిపించేసరికి ''జయ జయ''ధ్వానములు చేసారు. ''మహారాజుగారు వస్తున్నారు'' అంటూ పామరజనులు కోలాహలము చేసారు. అటు రుక్మిణి ఇటు సత్యభామా సమేతుడైన శ్రీకృష్ణుడు గగనమార్గమునుండి దిగి కిందికి వచ్చాడా అన్నట్లు అటు అజినావతి, ఇటు ప్రభావతులతో కూడుకుని నరవాహన దత్తుడు ఉద్యానవనములోనికి దిగాడు. తెల్లని తన వస్త్రముల భాడ ధళ్యము నింగి నుండి నేలకు వెన్నెలలు ఈనుతున్నదా అన్నట్లు ధనవతి వారి వెంటనే భూమిపైకి దిగింది. ఈ వార్త క్షణాల మీద అంతఃపురానికి అందింది. వాసవదత్త పరుగుపరుగున వచ్చి తన కుమారుణ్ణి కౌగిలించుకున్నది. వత్సరాజు, పద్మావతి, రత్నప్రభ, యౌగంధ రాయణుడు, రుమణ్వంతుడు, వసంతకుడు, గోముఖుడు, హరి శిఖుడు, మరుభూతి, తపంతకుడు, కళింగసేన ఇలా ఒకరేమిటి మొత్తము అంతఃపురమంతా ఆ ఉద్యానవనములోనే ఉన్నది. అందరూ నరవాహనదత్త దంపతులకు మంగళ నీరాజనములు సమర్పించారు. ఇలా నగరమంతా మంగళవాద్యములతో ప్రతిధ్వనిస్తూ ఉండగా వేగవతి మింటి మార్గమునుండి భూమికి దిగింది. ఆమె నరవాహన దత్తునితో ఇలా చెప్పింది. ''నేను మిమ్మల్ని వదిలి తపస్సుకు వెళ్లాను. ఈలోపల ఇంత కథ నడిచింది. నా శక్తులు బలహీనము కావడంవల్ల నేనేమీ చేయలేకపోయాను. తపస్సులో పునశ్చరణ చేసుకొని నా విద్యలను మళ్లీ పదును పెట్టుకున్నాను. తత్ఫలితముగా జరిగిన కథ మొత్తమూ తెలుసుకుని ఇక్కడికి వచ్చాను. ఇక మనకు భయములేదు. మా అన్నను అవలీలగా ఓడించవచ్చును''అని చెప్పింది వేగవతి. అప్పుడు నరవాహన దత్తుడు వేగవతిని తన తల్లిదండ్రులైన వాసవదత్తకు, వత్సరాజుకు, పద్మావతికి యౌగంధరాయణాదులకు పరిచయం చేసాడు. ఆమె భక్తితో అత్తమామలకు పాదాభివందనము చేసింది. అట్టి శుభ సమయములో గగనమునుండి దేవ దుందుభులు మ్రోగాయి. చూస్తూ ఉండగానే ఎందరో విద్యాధర రాజులు భూమిమీదికి దిగి వచ్చారు. వారితోబాటు ధనవతి కుమారుడు చండసింహుడు వారి ఆప్తబంధువు అమితగతి ప్రభావతి తండ్రి పింగళ గాంధారుడు, రత్నప్రభ తండ్రి హేమప్రభువు అతని కుమారుడు వజ్రప్రభుడు సాగరదత్తుడు అతని కుమార్తె గంధర్వదత్త కుమారుడు చిత్రాంగదుడు అందరూ భూమిపైకి దిగారు. వారితోపాటు ధర్మాధికారి వాయుపథుడు కూడా వచ్చాడు. వారందరినీ వత్సరాజు ఆదరించి ఉచిత వసతులు, ఆసనములు కల్పించి కానుకలిచ్చి సంతోషపెట్టాడు. అప్పుడు నరవాహన దత్తుని మాయ అయిన పింగళ గాంధారుడు నిండు సభలో ఈ విధముగా అన్నాడు. పరమేశ్వరుడు యా విద్యాధర రాజులందరికి ఒక చక్రవర్తిని ఇవ్వాలనుకొని నరవాహన దత్తుణ్ణి సృష్టించాడు. సాక్షాత్తు గాయత్రీ మాతవలె ఈ ధనవతి తెల్లవస్త్రములు ధరించి జపమాల కృష్ణాజినము దాల్చి దివ్యజ్ఞానముతో విరాజిల్లుతూ మాకు అందరికీ ఆదర్శప్రాయముగా ఉన్న తపస్విని. ఈమె ఆశీస్సులే నరవాహన దత్తునికి శ్రీరామరక్ష. సత్వరమే ఇతడు కార్యసిద్ధిని పొందగలడు.



**నేను మిమ్మల్ని వదిలి తపస్సుకు వెళ్లాను. ఈలోపల ఇంత కథ నడిచింది. నా శక్తులు బలహీనము కావడంవల్ల నేనేమీ చేయలేకపోయాను. తపస్సులో పునశ్చరణ చేసుకొని నా విద్యలను మళ్లీ పదును పెట్టుకున్నాను. తత్ఫలితముగా జరిగిన కథ మొత్తమూ తెలుసుకుని ఇక్కడికి వచ్చాను. ఇక మనకు భయములేదు. మా అన్నను అవలీలగా ఓడించవచ్చును.**

పింగళ గాంధారుడు చెప్పిన ఈ మాటలను అంతా శ్రద్ధగా ఆలకిస్తున్నారు. అప్పుడు ఆయన మళ్లీ ఇలా అన్నాడు. హిమాలయ పర్వతములకు ఉత్తర దిశ సగము దక్షిణపు దిశ సగము విద్యాధర రాజులకు చెంది ఉన్నవి. ఉత్తర శిఖర వేదిక కైలాస పర్వతమునకు అవతల ఉన్నది. దక్షిణ వేదిక కైలాస శిఖరము కింద దక్షిణ భాగమును ఆవరించుకొని ఉన్నది. ఈ రెండు కొండకొమ్ముల వేదికలె విద్యాధర రాజుల రాజ్యములకు ఆటపట్టులు. ఉత్తర దిశలో ధనవతి బంధువు అమితగతి రాజ్యమేలుతున్నాడు. ఆయన పరమశివుణ్ణి గూర్చి కఠోర తపస్సు చేశాడు. అప్పుడు సాంబమూర్తి ప్రత్యక్షమై అమితగతితో ఇలా చెప్పాడు. ''విద్యాధరరాజా! విను! మీకు కాబోయే చక్రవర్తి ఇప్పటికే భూమిపై పుట్టి . ప్రవర్ధమానుడైనాడు. ఆయనయే వాసవదత్తా వత్సరాజుల కుమారుడు నరవాహన దత్తుడు అతడు ప్రస్తుతము భరత వర్షమున కౌశాంబిలో ఉన్నాడు. వెళ్ళి ఆయనను దర్శించుకొనండి. ఆయన మొత్తము విద్యాధర రాజ్యములకు చక్రవర్తి అయినట్లయితే కైలాస పర్వతమునకు ఉత్తరముగల మొత్తము వేదికకు, అంటే సమస్త రాజ్యాకూటములకు నిన్ను అధిపతిగా నియమిస్తాను. నీ మనస్సులోని కోరిక నేను గ్రహించాను. నీకు శుభము కలుగుతుంది''అని ఆశీర్వదించి అంతర్హితుడైనాడు. అది విని అమితగతి ఎంతో సంతోషపడ్డాడు. ఇదుగో ఆ కోరిక మీదనే ఆయన ధనవతితో కలిసి వచ్చాడు. ప్రస్తుతము ఉత్తర వేదికలో ఉన్న రాజులలో మంధదేవుడు ఒక్కడే బలవంతుడు దుర్మార్గుడు కూడా. అయినప్పటికీ అతనిని నరవాహన దత్తుడు తేలికగానే జయించగలడు. ఇక దక్షిణ వేదికకు వచ్చినట్లయితే అక్కడ గౌరీముండుడు అనే ఒక విద్యాధర రాజు ఉన్నాడు. అతడు దుర్మార్గుడు, అజేయుడు, మానసవేగునికి మిత్రుడు కూడా కాబట్టి అతనిని జయించనిదే విద్యాధర చక్రవర్తిత్వము అసాధ్యము. కాబట్టి వెంటనే నరవాహన దత్త కుమారుడు సాంబమూర్తిని గూర్చి తపస్సుచేసే దివ్యశక్తులు సంపాదించి గౌరీముండుని మానసవేగుడిని నిర్జించాలి. ఇదే మన ప్రస్తుత కర్తవ్యము.''

***(ఇంకా వుంది)***

---

*(9వ పేజీ తరువాయి)*

''మార్కులు సక్రమంగా రాకపోతే వాడి బతుకెంత దుర్భరంగా వుంటుందో నీకు అర్థంగాలేదు'' అంటూ చివాలున అడ్డుతగిలాడు సారథి. ''యింజెనీరనే కాగితమొకటి చేతబట్టుకుని అడ్డమైన కంపెనీల చుట్టూ తిరగాలి. వాళ్లు కొంపదీసి వుద్యోగమిస్తే చాలీచాలని జీతాల్తో సందుల్లో గొందుల్లో బతకాలి. ప్రతి చిన్న పనికీ చోటా రాజకీయ నాయకుల కాళ్లపైన పడాలి. లంచాలిచ్చుకోవాలి. ప్రమోషన్లకేగాదు, యింక్రిమెంట్లకుగూడా మామూళ్ళు చదివించాలి. పొలిటికల్ స్ట్రాటజీగా మాత్రమే మిగిలిన రిజర్వేషన్ల జోరులో చిక్కి చిక్కరించాలి. యెమ్మే పీహెచ్డీ చేసినా ప్రయివేటు స్కూల్లో ముష్టి మూడు వేలకు నువ్వూ, చదివిన చదువుకు యేమాత్రం సంబంధం లేని బాంకు వుద్యోగంలో నేనూ, రోజుకు పన్నెండు గంటలు వొళ్ళు హూనం చేసుకుంటున్నాం. వాడూ మనలాగే బతకాలా చెప్పు? అదిగో, ఆ బస్సులో నిలబడ్డానికి చోటైనా దొరక్క అఘోరిస్తున్న జనంలో మనవాడూ వొకడైపోతాడేమోనని భయంగా వుంది నాకు. లేదా వుద్యోగాలు దొరక్క ఆటోలు నడుపుకుంటున్న ఆ డ్రైవర్లలో వాడూ చేరిపోతాడేమోనని కంగారుగా వుంది. ఆ ప్లాట్‌ఫాం చివరల్లో మట్టిలోపడి దొర్లుతున్న పిచ్చివాళ్ళు కనిపిస్తున్నారు చూడు. కావాలన్నది దొరక్కపోతే మానసికంగా దెబ్బతిన్నవాళ్ళే వాళ్ళందరూ? వాళ్ళల్లో మనవాడూ వొకడైపోవాలని వుందా నీకు? యీ జనంలో, యీ మురికిలో, యీ యిరుకులో, యీదుమ్మూ దుర్గంధంలో, గాలీ వెలుతురూ గూడా కరువైపోతున్న యీ సిటీల్లో; చివరకు నీళ్ళకోసం గూడా క్యూల్లో నిలబడుతూ...''

డ్రైవరు బస్సును కదిలించబోతున్నట్టుగా హారను మోగించాడు. సారధి వులిక్కిపడి మళ్లీ యీలోకంలోకి వచ్చాడు. ''యిప్పుడు గంట యెనిమిదయింది''. యిప్పుడు మళ్లీ యింటికెళ్ళి మళ్ళీ సంజీవయ్యనగరు కెళ్ళాలంటే కష్టం. మన డబ్బంతా ఆటోవాళ్ళు తినిపోతారు. యిక్కడే తొమ్మిదింకాలువరకూ యేదో బెంచిపైన సీటు సంపాదించుకుని కూచో. తరువాత ఆటోచేసుకుని సంజీవయ్యనగర్‌కెళ్ళు. ట్యూషనులో మాస్టరెంతసేపు వుంచమంటే అంతసేపూ వుండనీవాడు. రేపు వారి షెడ్యూలు యేమాత్రం చెడగూడదు...''

బస్సు కనుమరుగయ్యాక సరేనన్నట్టుగా తల వూపింది సవిత. యింతలో 'అత్తయ్యకు జరగరానిది జరిగితే!' అన్న ఆలోచన కొరడాలా తగలడంతో ఆమె విలవిల లాడిపోయింది.

కానీ కాస్సేపటి తర్వాత తనలా విషాదంలో మునిగిపోవడానికి తన అత్తగారి ఆరోగ్యం మాత్రమే కారణమని అనుకోలేకపోయింది సవిత గూడా! ★